శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 23 ఏప్రిల్ 2023

చైతన్య శంఖారావం 11వ రోజు

రాజమండ్రి రూరల్, చైతన్య శంఖారావ కార్యక్రమం 11వ రోజులో భాగంగా ధవలేశ్వరం కంచరలైన్ ఏరియాలో అశేష జనవాహిని నడుమ ప్రారంభమైనది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తమ గోడును విన్నవించుకున్నారు. ఈ ప్రాంతంలో ముఖ్యంగా విచ్చలవిడిగా గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్ అదుపు చేయలేని విధంగా తయారయ్యారని అదేవిధంగా డ్రైనేజీ వ్యవస్థ శానిటైజేషన్ వ్యవస్థ మరీ అధ్వానంగా ఉన్నాయని కాలనీవాసులు వాపోయారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి శ్రీను, పల్లి వెంకటరమణ, పల్లి దుర్గ ప్రసాద్, జనసేన పార్టీ రాజమండ్రి రూరల్ మండల ప్రెసిడెంట్ చప్ప చిన్నారావు, కార్యదర్శి బీర ప్రకాష్, కార్యదర్శి అమీనా, ఆటో బుజ్జి, మట్టపర్తి నాగరాజు, విజ్జిన శివ, సికోటి శివాజీ, సూరాద సత్తిబాబు మరియు ధవళేశ్వరం జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొనడం జరిగింది.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 23 ఏప్రిల్ 2023



"బత్తుల" ఆధ్వర్యంలో 1200 ముస్లిం కుటుంబాలకు "రంజాన్ తోఫా"

"అల్లా" చూపిన సత్యమార్గం అందరికీ అనుసరణీయం... -బత్తుల బాలరామకృష్ణ

ముస్లిం సోదరుల సహకారంతో, వారితో మమేకమవుతూ భక్తిశ్రద్ధలతో చేపట్టిన "రంజాన్ తోఫా" కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జనసైనికులు.

మతసామరస్యానికి ప్రతీకగా ఆనందంతో వెల్లువిరిసిన 'రంజాన్ తోఫా' కార్యక్రమం.

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని రాజానగరం నియోజకవర్గంలో మూడు మండలాల్లో సుమారు 26 గ్రామాల్లో ఉన్న 1200 ముస్లిం కుటుంబాలకు రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తుల బలరాకృష్ణ, శ్రీమతి వెంకట లక్ష్మి దంపతులు పవిత్ర రంజాన్ మాసం ముగిసే 'ఈదుల్ పీతర్'ను భక్తిశ్రద్ధలతో జరుపుకున్న శుభ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు "రంజాన్" శుభాకాంక్షలు తెలియజేస్తూ రంజాన్ పండుగను మరింత సంతోషంగా జరుపుకునేవిధంగా 'రంజాన్ తోఫా' అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజానగరం జనసేన నాయకురాలు మరియు నా సేన కోసం నా వంతు కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ సత్య నిష్ఠ, ధర్మాచరణ, దానధర్మాలు, ఉపవాస దీక్షలతో దివ్య ఖురాన్ అవతరించిన ఈ పవిత్ర రంజాన్ మాసంలో ప్రేమ, సహనం, దానం, భగవంతుని ధ్యానం కలిసిన ముస్లిం సోదర సోదరీమణులతో కలిసి పవిత్ర 'రంజాన్ పండుగ' ఇంత వైభవంగా చేసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం రాజానగరం జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా ఆ అల్లా ఆశీస్సులతో అందరి జీవితాలలో వెలుగులు నిండాలని, ఆయన చూపిన సన్మార్గంలో అందరూ నడిచి, ఆధ్యాత్మిక చింతనతో మంచి జీవితం గడపాలని ఆకాంక్షింస్తున్నామని అన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ కోరుకునే మతసామరస్యం, కులాల ఐక్యతకు, మతాల మధ్య స్నేహ సంబంధాలకు అద్దం పట్టేలా ఈ 'రంజాన్ తోఫా' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మంగా చేపట్టి, విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మానవాళిపై ఆ 'అల్లా' ఆశీస్సులు దయ అందరిపై ఉండి, అందరూ ఆనందంగా, సుఖ సంతోషాలతో జీవించాలని, ఆయన చూపిన సత్యమార్గంలో అందరూ నడిచి మంచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ ఆకాంక్షించారు. జనసేన పార్టీ పక్షాన 'బత్తుల' దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్న ముస్లిం సోదరులు, మత పెద్దలు, సీనియర్ జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతం చేశారు.

SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 23 ఏప్రిల్ 2023

భీమిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డా.సందీప్ పంచకర్లతో జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ జూమ్ సమావేశం



జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ ఆధ్వర్యంలో 13వ జూమ్ సమావేశం

పలు దేశాల నుండి జూమ్ సమావేశంలో పాల్గొన్న ఎన్నారై జనసేన నాయకులు మరియు వీరమహిళలు

శతఘ్ని న్యూస్: జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ ఆధ్వర్యంలో ఆ టీమ్ ఫౌండర్ సురేష్ వరికూటి అధ్యక్షతన, జనసేన పార్టీలో ఒక సాధారణ కార్యకర్తగా ప్రారంభించి తన పోరాట పటిమతో, అకుంటిత దీక్షతో, నియోజకవర్గంలోనే కాక అనేక ప్రాంతాలలో ఎన్నో సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ ఒక గొప్ప నాయకుడిగా ఎదిగి ఎందరో కార్యకర్తలకు ఆదర్శంగా నిలిచిన భీమిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డా.సందీప్ పంచకర్ల ముఖ్య అతిథిగా శనివారం జూమ్ సమావేశం నిర్వహించడం జరిగింది. తమ తమ దేశాల నుండి ఒక్కొక్కరిగా సేవలు అందించడం కంటే అందరూ సంఘటితమై ప్రపంచ వ్యాప్తంగా అన్ని టీంలు కలిసి ఒక్క టీంగా వెళ్ళాలి అనే ముఖ్యలక్ష్యంతో ఏర్పడినటువంటి “జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ – ప్రపంచ ఎన్నారైల కలయిక” నుండి వివిధ దేశాలకు చెందిన ఎన్నారై జనసేన నాయకులు మరియు వీరమహిళలు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. దాదాపు 15 దేశాలకు పైగా జనసేన నాయకులు ఈ జూమ్ సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా.సందీప్ పంచకర్లను వివిధ దేశాలకు చెందిన జనసేన నాయకులు పలు సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డా.సందీప్ పంచకర్ల మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నాగబాబు శుక్రవారం ఒక సమావేశం నిర్వహించారని ఆ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాయకులందరూ కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని, అందరికి ఆయన అందుబాటులో ఉంటానని తెలిపారని, జనసేన పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారని అన్నారు. ఇటీవల బూత్ కమిటీల కార్యాచరణ కోసం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కసరత్తులో భాగంగా సంజీవ్ ను నియమించారని ఆయన దానిపై గట్టిగా పనిచేస్తున్నారని తెలిపారు. ఉత్తరాంధ్రలో ఇప్పటికే శ్రీకాకుళం మండలాధ్యక్షుల నియామకం పూర్తయిందని మే నెలాఖరుకు మొత్తం ఉత్తరాంధ్ర మండల కమిటీల నియామక ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. ఎన్నారై నాయకులందరూ పలు నియోజకవర్గాలపై దృష్టి పెట్టకుండా వారి స్థితిగతులను బట్టి ఒక్కొక్క దేశానికి ఒక్కొక్క నియోజకవర్గాన్ని కాని ఒక్కొక్క జిల్లాను కాని అప్పజెప్పాలని ఎన్నారై నాయకులు అడిగినదానికి సమాధానంగా మంచి ఆలోచన అని దీనిని అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఎన్నారై నాయకులు యువతకు భరోసాగా స్కిల్ డెవెలప్మెంట్ కార్యక్రమాలు చేసి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగయ్యేలా చూస్తే బాగుంటుందని తెలుపగా జనసేన పార్టీ ఐటి చైర్మన్ మిరియాల శ్రీనివాస్ ఈ కార్యక్రమానికి ప్రణాళిక సిద్ధం చేసారని త్వరలో ప్రారంభిస్తారని తెలిపారు. మీడియాను బలోపేతం చేసేవిధంగా జనసేన సప్పోర్టర్స్ కి పార్టీ నుండి కొంత సహకారమందిస్తే బాగుంటుందని తెలుపగా అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. భీమిలి నియోజవర్గంలో జనసేన ప్రభావం ఎలా ఉందని అడగగా భీమిలిలో 2019 లోనే జనసేన పార్టీకి 24,248 ఓట్లు వచ్చాయని ఇపుడు భీమిలిలో ఓటింగ్ శాతం బాగా పెరిగిందని జనసేన పార్టీ ఖచ్చితంగా గెలిచే స్థానాలలో భీమిలి ఒకటి అని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జనసేనకు ఎలా ఉంది అని ప్రశ్నించగా 2024లో జనసేన ప్రస్తావన లేకుండా ప్రభుత్వ స్థాపన ఉండదని అన్నారు. సుమారు రెండు గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో జర్మనీ నుండి సురేష్ వరికూటి, సుధాకర్, లోకేష్ పెద్దిరెడ్డి, అశ్విన్ కుమార్ మత్తి, శివప్రసాద్ మత్తి, రత్నాకరం, శేషు కుమార్, రాజ్ కుమార్ చిక్కాల, సురింద్ర ఆవుల, క్రాంతి కిరణ్, భరత్, యూఎస్ నుండి శేఖర్ పిల్లా, కంబోడియా నుండి నవీన్ నవబోతు, కెన్యా నుండి ప్రవీణ్ మొగసాటి, ఆస్ట్రేలియా నుండి హేమ, రామకృష్ణ రావుల, సంతోష్, స్వీడన్ నుండి మహేష్, నైజీరియా నుండి ఈశ్వర్, సౌత్ కొరియా నుండి డా.నవీన్ కుమార్, యూఏఈ నుండి ఇంద్రనీల్ ముప్పిడి, సేచెల్లీస్ నుండి రమేష్ సేపేన, ఇండియా నుండి ప్రభావతి వసంతాల, యూకే నుండి నాగరాజు వడ్రాణం, శంకర్ సిద్ధం, చందు సిద్ధం, పద్మజ రామిశెట్టి, అమల చలమలశెట్టి, బాల నల్లి, హరి పట్టెల, జగదీష్ గాజుల, జోజిబాబు గుబిలి, రాహుల ఆవుల, శ్రీనివాస్ కుల్చా, యర్రా, వెంకట్ అద్విక్, అవినాష్ నల్లమోతు, బాల, పవన్ పోతురాజు, రుద్ర, వెంకటేష్, శ్రీధర్ తదితరులు పాల్గొనడం జరిగింది.



శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 23 ఏప్రిల్ 2023



రంజాన్ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ పిల్లా దీపిక శ్రీధర్

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గం, పిఠాపురం పట్టణం నందు అతి పురాతనమైన పేరుగాంచిన కాకినాడ రోడ్లో గల మసీదు నందు పిఠాపురం జనసేన నాయకులు డాక్టర్ పిల్లా దీపిక శ్రీధర్ రంజాన్ కార్యక్రమంలో పాలుపంచుకుని ముస్లిం సోదరులకు స్వీట్స్ అందించడం జరిగింది. ముస్లిం సమాజానికి అతి ముఖ్యమైన రంజాన్ పండుగ, ఈ సందర్భంగా పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు మరియు శ్రీ విష్ణు హాస్పిటల్ అధినేత డాక్టర్ పిల్లా శ్రీధర్ ఇస్లాం సోదర సోదరీమణులకు ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ముస్లిం సోదరులతో కలిసి పండుగ కార్యక్రమంలో పాలు పంచుకోవడం జరిగింది. అనంతరం జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ మీడియాతో మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న గొప్పతనం భిన్నత్వంలో ఏకత్వం హిందూ ముస్లిం క్రిస్టియన్ అనేక మతాలవారు ఉన్నా కూడా అందరూ కలిసి ఒక అన్న తమ్ముళ్లలాగా అక్క చెల్లెలగా కలిసి ఉండే ఏకైక దేశం మన భారతదేశం అట్లాంటి భారతదేశంలో పుట్టినందుకు మేమందరం కూడా చాలా సంతోషిస్తున్నాము నా చిన్నతనం నుంచి స్కూల్ డేస్ నుంచి కూడా ఎక్కువగా ముస్లిం సోదరులతోనే స్నేహ సంబంధాలు ఉండేవి అదే బంధంతో ఈరోజు నేను ఇక్కడ ఈ ముస్లిం సోదరులతో కలిసి పాలుపంచుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందని, ఈ ఆకాశం కల్పించిన అల్లాకు నాతోటి ముస్లిం సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు అలాగే అతిపవిత్రమైన రంజాన్ పర్వదినం మన అందరిలో క్రమ శిక్షణ, దాతృత్వం, సోదర భావాన్ని పెంపొందించి, మనలో కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ ఇస్లాం సోదర, సోదరీమణులందరికీ పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

కుందుర్తి గంగరాజు కుటుంబానికి జనసేన చేయూత

శతఘ్ని న్యూస్: గోపాలపురం నియోజకవర్గం, దేవరపల్లి మండలం,సంగాయిగూడెం గ్రామంలో కొద్ది రోజుల క్రిందట హార్ట్ ఎటాక్ తో చనిపోయిన జనసైనికుడు కుందుర్తి గంగరాజు కుటుంబ సభ్యులకు నియోజకవర్గ నాయకులు దొడ్డికర్ల సువర్ణ రాజు ఆధ్వర్యంలో గ్రామ జనసైనికుల సహకారంతో 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మండల అధ్యక్షులు కాట్నం గణేష్, చప్పటి శివ, మాలే సతీష్, రమణ, రాజు, పోలుమాటి నాని, సంగాయిగూడెం జనసేన పార్టీ గ్రామ నాయకులు ఆరేటి రత్నం, రవి, సోమిశెట్టి శ్రీను మరియు జనసైనికులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాల్తేరు వీరయ్య శతదినోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్: చీపురుపల్లి, ఆంధ్రప్రదేశ్ మెగా అభిమానుల ఆరాధ్య దైవం మెగాస్టార్ చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య సినిమా శతదినోత్సవం, ఉత్తరాంధ్రలో విజయనగరం జిల్లా చీపురుపల్లిలో స్థానిక వంశీ థియేటర్ లో 100 రోజులు ఆడిన సందర్భంగా అఖిల భారత చిరంజీవి వ్యవస్థాపక అధ్యక్షులు రవణం స్వామి నాయుడు ఆధ్వర్యంలో వైభవంగా జరపబడుతున్నా మెగా వేడుక కార్యక్రమానికి పాలకొండ నియోజకవర్గ జనసేన జానీ వెళ్ళడంతో పాటుగా అఖిల భారత చిరంజీవి అధ్యక్షులు రవణం స్వామి నాయుడుతో కలిసి సినిమా చూడటం అనేది చాలా సంతోషం కలిగింది అని రవణం స్వామి నాయుడుతో జనసేన జానీ చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా రవణం స్వామి నాయుడు మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి కేవలం సినిమా హీరో మాత్రమే కాదు ఎప్పుడు ఎవ్వరికి ఎలాంటి అవసరం వచ్చినా అండగా ఉండే గొప్ప మనసున్న మహా గొప్ప మనిషి మరి రాబోయే 2024 లో జనసేన పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి మెగా అభిమాన సంఘ నాయుకులు, మెగా అభిమానులు కష్టపడాలి అని పిలుపును ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర మెగా అభిమానులు, జనసేన నాయుకులు, హిందూపురం జనసేన నాయుకులు భవాని రవికుమార్, భీమిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పంచకర్ల సందీప్, విజయనగరం జనసేన నాయకులు గురాన అయ్యలు, ఆదాడ మోహన్ రావు, చీపురుపల్లి జనసేన నాయకులు రేగిడి లక్ష్మణ్ టైక్వాండో శ్రీను పాల్గొన్నారు.

యువత విద్యకు బానిసలు కావాలే తప్ప మత్తు పానీయాలకు కాదు: రోసనూరు సోమశేఖర్

శతఘ్ని న్యూస్: సూళ్లూరుపేట నియోజకవర్గం, మాకు తెలిసిన 20 ఏళ్ల కుర్రాడు శుక్రవారం రాత్రి తాగిన మత్తులో ప్రమాదవశాత్తు చనిపోవడం జరిగింది. మా మనసు కలిచివేసింది. పేద కుటుంబం, ఒక్కడే కొడుకు, తల్లి చాలి చాలని వేతనానికి ఒక సంస్థలో చిన్న పని, కొడుకు మీద ప్రేమతో కాదనలేక శ్రమించి, కొనిచ్చే స్తోమత లేకున్నా ద్విచక్ర వాహనం తీసిస్తే ఆ కుర్రవాడేమో ఈ వయసులో తాగుడు అదేదో ట్రెండ్ లాగా ఫీల్ అవ్వడం, ఏక్సిడెంట్ లో చనిపోయాడు, ఇప్పుడు ఆ తల్లి పరిస్థితి ఏంటి! సూళ్లూరుపేట నియోజకవర్గంలో యువత గంజాయి, వీడ్, ఆల్కహాల్ లాంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారు. పట్టించుకునే నాయకుడు కానీ, అధికారులు కానీ లేరు. యువత ముఖ్యంగా అణచివేతకు గురైన జాతులకు చెందిన యువత ఆలోచించండి! మీరు విద్యకు బానిసలు కావాలే తప్ప మత్తు పానీయాలకు కాదు. చదువు మీ జీవితాలను ప్రపంచంతో పోటీ పడేలా చేస్తుందని సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన నాయకులు రోసనూరు సోమశేఖర్ అన్నారు.

ముస్లిం సోదరులకు జనసేన అండగా ఉంటుంది: పెనుమాల జానుబాబు

శతఘ్ని న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి గన్నవరం మండలం పోతవరం గ్రామంలో రంజాన్ సందర్భంగా ఎన్నారై జనసేన పార్టీ నాయకులు పెనుమాల జానుబాబు అండదండలతో గన్నవరం నియోజకవర్గం జనసైనికులు ముస్లిం సోదరులకు తోఫా కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గన్నవరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు సాధనాల వీర వెంకట శ్రీనివాస్ జెడి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సాధనాల వీర వెంకట శ్రీనివాస్ జెడి మాట్లాడుతూ ముస్లిం సోదరులకు జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, అలాగే ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో ఈ గన్నవరం నియోజకవర్గంలో ఎన్నారై జానుబాబు చేశారని అన్నారు. అలాగే టీవీ రమణ మాట్లాడుతూ ఈ గన్నవరం నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ఎన్నారై జానుబాబు ముందుంటున్నారని అలాగే ఎవరు కష్టాల్లో ఉన్నా కూడా జనసేన పార్టీ నుంచి జానుబాబు తను వంతు సాయం చేస్తున్నారని జనసేన పార్టీ నుంచి జానుబాబు కు రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు జనసేన పార్టీలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణిశెట్టి శ్రీనివాస్, తోట శీను, బండి మణికంఠ, బొరుసు నాని, ఎర్రంశెట్టి ఆదినారాయణ, దుర్గాప్రసాద్, సురేష్, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

మేకల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

శతఘ్ని న్యూస్: కోదాడ, జనసేన పార్టీ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గంలోని చిలుకూరు మండల కేంద్రములో ముస్లిం సోదరసోదరీమణులకు శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపీనాథ్ పటేల్ తెలంగాణ రాష్ట్ర విద్యార్థి విభాగం సెక్రటరీ కస్తూరి సురేష్, కోదాడ నియోజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రటరీ పసుపులేటి మనోజ్ కుమార్, ఉమ్మడి నల్గొండ జిల్లా విద్యార్థి విభాగం సెక్రటరీ బాదే అంజి, మునగాల మండల అధ్యక్షులు రేపాకుల నరేష్ అంతగిరి మండల అధ్యక్షులు ఇస్లావత్ ఉపేందర్, జానకినగర్ గ్రామశాఖ అధ్యక్షులు షేక్ బాబా మరియు కోదాడ నియోజకవర్గ, చిలుకూరు మండల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
ఆదివారం, 23 ఏప్రిల్ 2023



వీర్నమలతాండలో జనసేన జెండా ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: కుప్పం, గత సంవత్సరం రాష్ట్ర మరియు జిల్లా జనసేన నాయకుల ఆధ్వర్యంలో కుప్పం నియోజకవర్గం, రామకుప్పం మండలం, వీర్నమలతాండలో ఆవిష్కరించిన జండాదిమ్మెను కొన్ని రోజుల ముందు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం జరిగింది. శనివారం చిత్తూరు జిల్లా అధ్యక్షులు వారి ఆధ్వర్యంలో ఎక్కడైతే ధ్వంసం చేసారో అదే స్థలంలో పెద్ద ఎత్తున జండా ఆవిష్కరణ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసీ సభ్యులు జిల్లా అధ్యక్షులు డా హరిప్రసాద్, కీర్తన, తిరుపతి ఇన్చార్జ్ కిరణ్ రాయల్, జిడి నెల్లూరు ఇన్చార్జ్ డా. పొన్న యుగందర్, రాష్ట్ర ఐటి సెల్ సెక్రెటరీ శీను, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు అమర్ నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ యాదవ్, నాయకులు బాను, నెహ్రూ అలాగే నియోజకవర్గంలోని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వామనమూర్తి, జిల్లా కార్యదర్శి రామమూర్తి, సంయుక్త కార్యదర్శులు వేణు, మునెప్ప, నవీన్, ఐటి కోఆర్డినేటర్ మధు, కుప్పం నాయకులు నరేష్ మండల అధ్యక్షులు హరీష్, కిషోర్, సుధాకర్, అమీర్ మరియు మండల కమిటీ సభ్యులు జనసైనికులు, వీరమహిళలు పాల్గొనడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జనసేనతోనే సాధ్యం: బాడిశ మురళీకృష్ణ

శతఘ్ని న్యూస్: జగ్గయ్యపేట, వత్సవాయి గ్రామంలోని జనసేన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బాడిశ మురళీకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి జనసేన పార్టీ తోనే సాధ్యమవుతుందని వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ఎటువంటి అభివృద్ధి లేకపోగా యాభై సంవత్సరాలు వెనక్కి రాష్ట్రం నెట్టివేయబడిందని అన్నారు. రాష్ట్రానికి రాజధాని ఏంటో కూడా తెలియని అయోమయ స్థితిలోకి ప్రజలని నెట్టివేశారని ప్రతి ఏటా జాబ్ క్యాలెండరుని విడుదల చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి నిరుద్యోగులను నిండా ముంచారాని రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టివేశారని రాష్ట్ర ప్రజలు ప్రత్యామ్నాయంగా జనసేన వైపే చూస్తున్నారని రాష్ట్ర అభివృద్ధి జనసేన పార్టీతోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రేగండ్ల వెంకటరామయ్య ఉపాధ్యక్షులు రామకోటేశ్వరరావు, శైలజ, మీరా, మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

కేజిహెచ్ వద్ద డొక్కా సీతమ్మ 'ఆహార నిధి

శతఘ్ని న్యూస్: విశాఖ, జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయంకై పేద ప్రజల ఆకలి నింపే ప్రయత్నంగా ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ 'ఆహార నిధి' కార్యక్రమం కేజీహెచ్ వద్ద శనివారం మధ్యాహ్నం 12 గంటలకి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్.పి.రాజు (మిస్టర్ లైట్), నీలం రాజు, పసుపులేటి మోహన్, నందకిషోర్, కె.వి.ఎస్.ఎన్.రాజు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం జనసేన పార్టీ సంయుక్త జికె ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనసేన దక్షిణ నియోజకవర్గం నాయకులు గోపి కృష్ణ(జికె) చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసైనికులు మరియు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి అండగా జనసేన

శతఘ్ని న్యూస్: పాతపట్నం నియోజకవర్గం, హిరమండలం మండలం, భగీరథపురం గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబానికి జనసైనికులు మరియు ఎన్నారై సింగపూర్ వారి సహాయ సహకారాలతో హిరమండలం జనసేన నాయకులు కొండాడ సురేశ్ ఆధ్వర్యంలో సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

గ్రావెల్ అక్రమ రవాణా అడ్డుకుంటే బెదిరింపులా?

శతఘ్ని న్యూస్: కోవూరు నియోజకవర్గం, కొడవలూరు గ్రామం దత్తంలో జరుగుతున్న అక్రమ గ్రావెల్ తవ్వకాలను స్థానికులు శుక్రవారం రాత్రి అడ్డుకున్నారు. వైసిపి నాయకులు నోటికొచ్చినట్లు దుర్భాషలాడుతూ స్థానిక గిరిజనులపై దాడికి యత్నించారు. రాత్రి 10 గంటల 30 నిమిషాలకు స్థానిక పోలీసులు ఇద్దరినీ సమన్వయపరిచారు. శనివారం కొడవలూరు పోలీస్ స్టేషన్లో గ్రామస్తులందరూ కలిసి గ్రావెల్ అక్రమ రవాణాపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మొన్న మీరు వచ్చి జనసేన పార్టీ తరపున గ్రావెల్ తవ్వకాలను ప్రశ్నించటం చూసి ధైర్యంగా గ్రావెల్ రవాణాను నిలిపాము. ఆడోళ్ళతో కూడా పచ్చి బూతులు మాట్లాడుతూ యానాదులు మీకెందుకురా ఈ గొడవలు అని తిట్టిపోశారు. మేము చల్లా యానాదులమే మమ్మల్ని చంపి మా శవాల మీద ఈ గ్రావెల్ తీసుకొని పొండి అని మేము మొండిగా నిలబడ్డాము. ప్రాణం పోయినా ఇక్కడి నుంచి లారీ పోనివ్వము. పోలీసులకు రిపోర్ట్ ఇచ్చాము వైసిపి నాయకులు ఒత్తిళ్లు తెస్తున్నారు. మా ఇల్లు ఖాళీ చేయిస్తామని బెదిరిస్తున్నారు. న్యాయపరంగా పార్టీ తరపున మీరు అండగా నిలబడాలి అని జనసేన నాయకులు గునుకుల కిషోర్, సుధీర్ బద్దెపూడిని కోరారు. జనసేన పార్టీ తరపున అండగా నిలబడతామని ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని న్యాయపరంగా గిరిజనులకు అండగా ఉండి జరగతున్న అన్యాయాన్ని ప్రతిఘటిస్తామని జనసేన నాయకులు తెలిపారు.

చంద్రమౌళి ఆధ్వర్యంలో జనసేన చలివేంద్రం

శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం, జనసేన అధ్యక్షులు జనసేనాని పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో కంబదూరు టౌన్ లో గాజుల శ్రీనివాస్ అధ్యక్షతన జనసైనికులు, నాయకులు ఆధ్వర్యంలో దిగ్విజయంగా రెండవ వారం చలి వేంద్రం మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమం కొనసాగడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంబదూరు నాయకులు గాజుల అనిల్, తిప్పేస్వామి, గాజుల చరణ్, చరణ్, సాయి తేజ, రాజేష్, అరవింద్, శివ, చిన్నా, శ్రీనాథ్ తదితర నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

రంజాన్ వేడుకల్లో పాల్గొన్న పేడాడ

శతఘ్ని న్యూస్: ఆమదాలవలస, రంజాన్ పండుగ సందర్భంగా ఆమదాలవలస నియోజకవర్గం ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు మసీద్ కి వెళ్లి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం రఫీ, జిలాని ఆహ్వానం మేరకు ఇఫ్తార్ విందులో పాల్గొనడం జరిగినది.

SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 23 ఏప్రిల్ 2023

2024 ఎన్నికలలో పాడేరు గెలుపు ఖాయం: డా.వంపూరు గంగులయ్య

శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు జనసేనపార్టీ అరకు పార్లమెంట్ రీజియన్ ఇన్చార్జ్ వంపూరు గంగులయ్య సమకాలీన ఆదివాసీ ప్రజల స్థితిగతులపై రాజకీయాల ప్రభావం వంటి సమకాలీన గడ్డు పరిస్థితులపై తమ ఆదివాసీ జాతినుద్దేశించి ప్రస్తావించారు. యావత్ ఆదివాసీ సమాజం సంక్షోభంలో ఉంది. ఒక వైపు ఆదివాసీల హక్కులు కాలరాస్తూ చట్టాలకు తూట్లుపొడుస్తూ మనకు రక్షణగా వుండే రాజ్యాంగ పరమైన వ్యవస్థలను స్వయంగా ప్రభుత్వ పాలకులే నిర్వీర్యం చేస్తున్నారు. ఇవాళ గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం కూడా ఆదివాసీల సహజ మనుగడ, అస్తిత్వంపై ప్రత్యక్ష యుద్ధం ప్రకటించారు. ఇక్కడ ఆదివాసీ ప్రజానీకం ఒక వాస్తవం తెలుసుకోవాలి తప్పదు? భావితరాల భవిష్యత్ కోసం సగటు ఆదివాసీ గా చైతన్యం కావాల్సిన సమయం ఇదే... ఇక విషయానికొస్తే గతంలో పాలించిన టీడీపీ ప్రభుత్వం ఆదివాసీల ఆస్తిత్వంపై గొడ్డలిపోటు వేసిన మొదటి ముద్దాయి. ఇందులో ఎటువంటి సందేహాలు లేవు కానీ ప్రస్తుత ప్రభుత్వం వైసీపీ కి నమ్మిన ఆదివాసీ ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామన్న ముఖ్యమంత్రి మాట చాలా చక్కగా నిలబెట్టుకున్నారు. నిజమే ఆదివాసీల గుండెలు ఆగేంత పనిచేశారు. సుమారు ఒక దశాబ్దకాలంగా నమ్మిన ఆదివాసీ ప్రజలకు దక్కిన బహుమానం గత నెల మార్చ్ 24 వ తేదీన అసెంబ్లీలో 32 లక్షల ఆదివాసీ ప్రజలంతా చూసారు. వైస్సార్, వైసీపీ అంటూ పాడేరు నియోజకవర్గం లో రెండుసార్లు అధికారం ఇచ్చాం, కానీ మనం ఎన్నుకున్నది ఆదివాసీ సమాజా అభివృద్ధికి తోడ్పడే అసలైన రాజకీయ వ్యవస్థ కాదని గుర్తించలేకపోయాం. చివరికి ఆదివాసీ ప్రజలకు ఏమి దక్కిందో ఇకపై ఏమి దక్కనుందో ఆదివాసీ ప్రజలు తమకు తాముగా ఆత్మవిమర్శ చేసుకోవాలి.మేము జనసేనపార్టీ నేతగా మా నాయకులతో జనసైనికులతో నియోజకవర్గంలో చాలా మారుమూల గ్రామాలను సందర్శించాం. అక్కడ అనేకరకమైన మౌలికసధుపాయలు కల్పన లేమి చూసాం పరిశీలించాం, కానీ ఆ సమస్యలకు ప్రధాన మూలం ప్రభుత్వ వైఫల్యమేనని స్పష్టంగా గుర్తించాం. ఉదాహరణకు ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లిస్తే జబ్బు చేసిన మనిషికి డోలి మోతలతో ఆస్పత్రులకు తరలించడానికి మార్గమధ్యలోనే మరణాలకు ఒక పరోక్ష సంబంధం ఉందనేది వాస్తవమని గ్రహించాం. ఇది రాజకీయంశంగా చూసి ప్రభుత్వ తీరుని విమర్శచేస్తున్నాం. ప్రశ్నిస్తూనే ఉన్నాం, కానీ ప్రభుత్వం ఆదివాసీల అభివృద్ధిపై ఉదాసీనత ఎక్కడ కూడా ఇసుమంతైన తగ్గలేదు. ఇంకెలా ప్రభుత్వం నుంచి అభివృద్ధిని కాంక్షిస్తాం. ఇక్కడ మేము ఒక సూక్ష్మ విషయం గమనించాం అసలు అభివృద్ధి ప్రస్థానంలో ఎక్కడో ఉన్నా ఆదివాసీ సమాజానికి రాజ్యాంగపరమైన రక్షణ వ్యవస్థలని నిర్వీర్యం చేస్తే ఆ జాతి ఇంకెప్పుడు అభివృద్ధి దిశగా అడుగులేస్తుంది. ఇక్కడ పాలక ప్రభుత్వాన్ని లక్ష్యం చేసుకుని కేవలం విమర్శించడం, ప్రశ్నించడమే మా అభిమతం కాదు మార్పు దిశగా సరైన రాజకీయవ్యవస్థని ఆహ్వానించాల్సిన సమయమిదేనని ఆదివాసీ సమాజానికి చైతన్యం కలిగించడం కూడా మా బృహత్తర బాధ్యతగా భావిస్తాం. ఆదివాసీల ఆకాంక్ష, ఆలోచన తీరు రాజకీయ వ్యవస్థలని ఎంచుకునే క్రమంలో సగటు ఆదివాసీ పరిణితి ఎటువైపు అనేది మేము ఆధివాసి ప్రజలకు సంధిస్తున్న సూటి ప్రశ్న? ఇప్పటికే జీవో నెం 3 కోల్పోయాం డిగ్రీలు, వృత్తినైపుణ్యం సంపాదించిన డిప్లొమా గ్రాడ్యుయేట్స్,రకరకాల గొప్ప చదువులు చదివి ఏ గత్యంతరం లేక చివరికి తెగించి కుటుంబ పోషణ కోసం గతిలేని పరిస్థితుల్లో చట్టవ్యతిరేకమైన పనులకు సిద్ధపడిన ప్రతిభ అవార్డు విజేతలను చూసాం. గమనిస్తూనే ఉన్నాం. తప్పుడు రాజకీయాలకు అందలం ఎక్కించి భావితరాలకు మంచి జరగాలంటే ఎలా కుదురుతుంది? కేవలం జీవో నెం 3 మూలన స్థానికంగానే ఉద్యోగ కల్పనలో మనం ఆదివాసీ నిరుద్యోగ రిజర్వేషన్ కేటాయింపులు కోల్పోయాం. పి.ఈ.ఎస్.ఏ,1/70 వంటి హక్కులకి తిలోదకలిచ్చి నేడు మన ప్రకృతి సంపదపై దోచుకునే బడా బాబులకు గుత్తాధిపత్యం ప్రభుత్వ అంగీకారంతో మనమే ఇస్తున్నాం కారణం ఏమిటి?కేవలం మనకున్న మిడి మిడి జ్ఞానంతో ఒక తప్పుడు రాజకీయ వ్యవస్థని నమ్మడం కారణంగానే మన ప్రకృతి సంపద మన వారసత్వ సంపదకు మనకే బాధ్యత వున్నా కూడా మన నిర్లక్ష్యం కారణంగా వారి చేతుల్లో మన బవితవ్యం పెడుతున్నాం మనం మన భవిష్యత్ తరాలకు రక్షకులమా?లేక భక్షించే వాళ్లకు బానిసలమా?ఏమిటో ప్రతి ఆదివాసి ఆలోచన చెయ్యాలి. సొమ్ము ఒకరిది సుఖాలు ఇంకొకరిదా?ఇది ప్రజారాంజక పాలన అంటారా? మీకు మీరే ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ప్రస్తుతం ఆధివాసి అస్తిత్వం నిర్వీర్యం చేసి మనల్ని నిస్తేజుల్ని చేసి ప్రభుత్వం ఏమి సాదించాలనుకుంటుంది. ఈ కుట్రలకు గలా కారణాలు ఏమిటి?కేవలం మనల్ని ఓట్లు వేయడానికి మాత్రమే ఉపయోగపడే అత్యంత అసమర్ధ ప్రజాలుగానే ప్రతిపక్ష, పాలకపక్షాలు బావిస్తున్నాయ? కేవలం ఓటుబ్యాంక్ రాజకీయాలకోసం రెండు జాతులకు మధ్య వైరుధ్యం పెంచే కుట్రలు చేసినా కూడా మనం కుక్కిన పేనులా పడుండాల?వారి రాజకీయాల లబ్దికోసం మనల్ని బలి పశువులు చేస్తుంటే గుర్తించిన సగటు ఆదివాసీగా నీ జాతికి నువ్వు ఇచ్చే చైతన్య సందేశం ఏమిటి?వారి అనాలోచిత నిర్ణయాలకు, అధికారదాహానికి మన ప్రజలు, మన భవిష్యత్ తరాలు బలికావాల? ఇటువంటి అంతర్యుద్ధపు వ్యూహాల్ని పసిగట్టలేనివారం కాదు జనసేనపార్టీ నాయకులు. జనసేనపార్టీ నాయకులకు గాని జనసైనికులకు గాని ఆదివాసీ అభివృద్ధిపై సుదీర్ఘప్రణాళికబద్ధమైన నిర్దిష్టమైన ఆలోచన ఉంది. ఈ సందర్బంగా ఆదివాసీ సమాజానికి ఒక స్పష్టమైన విషయం చెప్పదలుచుకున్నాం. పోరాట పటిమ లేని నాయకులు నాయకత్వం చెయ్యలేరు? రాజకీయాలకు పనికి రారు? వైసీపీ పార్టీని అభిమానించే ప్రజలుకానీ,నాయకులుకానీ ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకుని ఏ రాజకీయవ్యవస్త ద్వారా ఆదివాసీ సంరక్షణ,సాధికారత,స్వాలంభనతో కూడిన అభివృద్ధికి దోహదపడుతుందో అటువంటి రాజకీయా శక్తిని గుర్తించి తమ ఉన్మాద పార్టీ ప్రేమని పక్కనబెట్టి ఒక ఆదివాసీ గా తెలుసుకునే ప్రయత్నం చెయ్యాలి. ఇకా వైసీపీ పార్టీ అభిమానులు ,ప్రజలు ఇప్పుడు జనసేనపార్టీ వైపు చూస్తున్నారు వారు కచ్చితంగా టీడీపీ పార్టీకి పూర్తివిరుద్ధంగా వున్నారు అలా అని వైసీపీ పార్టీ ని ఇంకోసారి స్వాగతించే ఆలోచనలో వారు అసలే లేరు? జనసేనపార్టీ లో వలసలు పెరగడం సహజం. ఆదివాసీల హృదయాల్లో మొదటి దొంగలు టీడీపీ నాయకులే ముమ్మాటికీ? వైసీపీ పార్టీ ఆదివాసీల ఆలోచనలో లేనే లేదు అంతమయ్యిందని అనుకుంటున్నారు ఇదే వాస్తవం కూడా. రానున్న సమీప 2024లో ఎలక్షన్లో కచ్చితంగా జనసేనపార్టీ గెలుస్తుంది. అందులో పాడేరు నియోజకవర్గం అసెంబ్లీ స్థానం కూడా ఉంటుందని జనసేనపార్టీ అరకు పార్లమెంట్ ఇన్చార్జ్ డా.వంపూరు గంగులయ్య అన్నారు.

టైక్వాండో శ్రీను ఆధ్వర్యంలో శ్రీకాకుళం నుండి చీపురుపల్లికి కార్ల ర్యాలీ

శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం, మెగాస్టార్ చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య సినిమా శత దినోత్సవ వేడుకలు ఉత్తరాంధ్రలో విజయనగరం జిల్లా చీపురుపల్లిలో స్థానిక వంశీ థియేటర్ అఖిల భారత చిరంజీవి వ్యవస్థాపక అధ్యక్షులు రవణం స్వామి నాయుడు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న మెగా వేడుకలకు అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా మెగా ఫ్యామిలీ అభిమానులందరూ వాల్తేరు వీరయ్య విజయోత్సవానికి శ్రీకాకుళం నుండి మెగా అభిమానులందరూ పెద్ద ఎత్తున బయలుదేరి చీపురుపల్లి వెళ్ళడం జరిగింది.

ఇంటింటా జనసేనకు పెరుగుతున్న ఆదరణ: పోలిశెట్టి శ్రీనివాసులు

శతఘ్ని న్యూస్: రాజంపేట, జనసేన పవనన్న ప్రజాబాట కార్యక్రమానికి రోజు రోజుకి ఆదరణ పెరుగుతుంది. రాజంపేట జనసేన పార్టీ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ ఆదేశాల మేరకు నందలూరు మండలంలోని పలపుత్తూరు పంచాయతీలోని భగిడిపల్లి, ఏకిరిపల్లి, నూతిపల్లి, చింతలకోన గ్రామాలలో 85వ రోజు పవనన్న ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలిశెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలన్న సంకల్పంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజల నుండి మంచి ఆదరణ రావడం తమను ఎంతో ఉత్సాహ పరుస్తుందన్నారు. ప్రజల్లో వైసీపీ పట్ల వ్యతిరేకం వ్యక్తమవుతుందని, చిత్తశుద్ధి నిబంధత కలిగిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ప్రజలను ఆకర్షిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి, భాస్కర్ పంతులు, వీరాచారి, గోపి, జనసేన వీరమహిళలు జడ్డా శిరీష తదితరులు పాల్గొన్నారు.

శనక్కాయల ఉదయ్ శంకర్ కు ఆత్మీయ సత్కారం

శతఘ్ని న్యూస్: విశాఖపట్నం, గుంటూరు జనరల్ హాస్పిటల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా చేయుచున్న ప్రముఖ ఫిజీషియన్ డా.శనక్కాయల ఉదయ్ శంకర్ ఆయన కోవిడ్ సమయంలో అహర్నిశలు శ్రమించి అందించిన వైద్య సేవలను, పేద ప్రజలకు ఆరోగ్య శిబిరాలలో చేసిన సేవలను గుర్తించి వైజాగ్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్ మరియు సిబిఐ రిటైర్డ్ జే.డి వి.వి.లక్ష్మీనారాయణ, ఉదయ్ శంకర్కు ఆత్మీయ సత్కారం చేసారు. ఈ సందర్బంగా శనక్కాయల ఉదయ్ శంకర్ డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్ మరియు వి.వి.లక్ష్మీనారాయణలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

ఆదివారం, 23 ఏప్రిల్ 2023

నవకండ్రవాడలో దళితవాడలో జనచైతన్యం

శతఘ్ని న్యూస్: పిఠాపురం, చైతన్యవంతమైన దళిత యువకులను జనసేన పార్టీ వైపుగా నడపడమే లక్ష్యంగా, జనసేన పార్టీని ఒక సామాజిక వర్గానికి మాత్రమే పరిమితం చేయాలనే కుట్రతో చేస్తున్న విషపూరిత ప్రచారం తిప్పి కొట్టడమే ధ్యేయంగా పిఠాపురం రూరల్ జనసేన నాయకుడు మరియు దళిత నాయకులు అయిన వాకపల్లి సూర్య ప్రకాశ్ పిఠాపురం రూరల్ మండల వ్యాప్తంగా మొదలు పెట్టిన దళిత వాడల్లో జనచైతన్యం కార్యక్రమం విశేషమైన ప్రజా స్పందనతో దిగ్విజయంగా కొనసాగుతూ నేడు నవకండ్రవాడ చేరుకుంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల జనసేన పార్టీ అధికార ప్రతినిధి శ్రీమతి తోలేటి శిరీష సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం నవకండ్రవాడ జనసేననాయుకులైన తోట శ్రీను, సిహెచ్.విష్ణు, ఎం.రాజు, కర్రి శ్రీను, పింకీ సురేష్, కర్రి స్వామి, గాది మణికంఠ, మేడిశెట్టి కామేష్, గాది శ్రీను, కోన రాముల ఆధ్వర్యంలో కొనసాగి స్థానిక భీమ్ యువత సహకారంతో విజయవంతం అయినది. కార్యక్రమానికి ముందుగా మహనీయులు అంబేద్కర్ ప్రతిమను పూలతో అలంకరించి ఘననివాళి తెలిపిన అనంతరం స్థానిక యువ క్రీడాకారులకు వాలీబాల్ కిట్ అందించిన తదుపరి పవన్ కళ్యాణ్ గారి అభిమానులు అయిన దళిత యువతతో సమావేశమయ్యి వారి సహకారంతో ఎస్సీ కాలనీలో జనసేన పార్టీ సిద్ధాంతాలను తెలిపే కరపత్రాలను పంచిపెట్టారు. వడ్డే రాజశేఖర్, పి. రామకృష్ణ, బి. ప్రసాద్, ప్రేమ్, జి వెంకట్, ఆర్ సోను, ఎం వివేక్, కె దాసు, పి రోహన్, పి విజయ్ మొదలగు మెగా అభిమానులైన దళిత సోదరులతో ఏర్పాటైన ఈ సమావేశంలో రూరల్ మండల నాయకులైన రామిశెట్టి సూరిబాబు, తమ్మనబోయిన సుదర్శన్, గంజి గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన రాయచోటి జనసేన

శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలో రాయచోటి అసెంబ్లీ ఇంచార్జ్ షేక్ హసన్ బాషా మరియు జిల్లా కార్యక్రమాల సభ్యుడు షేక్ రియాజ్ ముస్లిం మత పెద్దలు ఆరిఫ్, మహ్మద్, జనసైనికులు, మిత్రులతో కలిసి జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ మాట్లాడుతూ ముస్లిం సమాజానికి అతి ముఖ్యమైన పండుగ రంజాన్ పురస్కరించుకుని సమాజంలో అందరూ కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ఎటువంటి బేధాలు లేకుండా పూర్వకాలం నుంచి వచ్చిన సంస్కృతి సంప్రదాయాలను, ఆచారాలను గౌరవించుకోవడం అన్నది మన సమాజానికి చాలా అవసరమని ప్రజలందరికీ పిలుపునిస్తూ ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తరపున రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆ అల్లా దీవెనలు అందరిపై ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు.

అంకమ్మ తల్లి తిరునాళ్లలో పాల్గొన్న బొర్రా వెంకట అప్పారావు

శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గం, శనివారం రాజుపాలెం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో అంకమ్మ తల్లి తిరునాళ్ల సందర్భంగా మండల అధ్యక్షులు తోట నరసయ్య ఆధ్వర్యంలో గ్రంధి సదా శివుడు నేతృత్వంలో బొర్రా వెంకట అప్పారావుని ఈ తిరునాళ్ల మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం జరిగింది. బ్రాహ్మణపల్లి జనసైనికుల ఆహ్వానం మేరకు ఈ యొక్క తిరునాళ్లకు బొర్రా వెంకట అప్పారావు విచ్చేసి అంకమ్మ తల్లి ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించి, ఆశీస్సులు తీసుకోవడం జరిగినది. గ్రామస్తులు నిర్వహించిన జనసేన ప్రభను సందర్శించి రానున్న రోజుల్లో జనసేనని మరింత బలంగా ప్రజలకు తీసుకువెళ్లి 2024 లో పవన్ కళ్యాణ్ ను సీఎం చేసే దిశగా మనందరం అడుగులు వేయాలని జనసైనికులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మండల అధ్యక్షులు కౌన్సిలర్ ప్రోగ్రాం కమిటీ మెంబర్స్, మండల కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ అధ్యక్షులు, జనసైనికులు, వీరమహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

పేదవారికి సాయం చేయడం రంజాన్ పండుగ విశిష్టత

శతఘ్ని న్యూస్: కందుకూరు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేన సిద్ధాంతాలు ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్ళే, జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు ఇనకొల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెట్టు గ్రామంలో మహబుసుబాని దర్గా వద్ద జెండా ఊరేగింపు కొరకు ఆర్థికసాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల జనసేన నాయకులు అన్నంగి చలపతి, స్థానిక జనసైనికులు షేక్ రహంతుల్లా, చలంచర్ల శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా చలపతి మాట్లాడుతూ సర్వమత సామరస్యం తెలిపే రంజాన్ శుభసందర్భంగా ప్రతి ముస్లిం సోదరీ, సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రంజాన్ మాసంలో ముస్లీం సోదరీ, సోదరులు అతి పవిత్రమైన ఉపవాసాలు పాటిస్తారు. అంతేకాకుండా ప్రతి ముస్లిం సోదరులు తమ ఏడాది మొత్తం సంపాదనలో కొంత మొత్తం "జకాత్" పేరుతో కుల, మతాలకు అతీతంగా కష్టాలలో ఉన్న పేదవారికి సాయం చేయడం రంజాన్ పండుగ విశిష్టతగా కొనియాడారు. ఈ మహబూబ్ సుభాని దర్గా వద్ద జెండా ఊరేగింపు చేస్తే భక్తుల మనోభీష్టాలు నెరవేరుతాయని మా ప్రాంత వాసుల నమ్మకం. అనాదికాలం నుంచి ఈ జెండా పండుగ జరుపుకుంటాం, శనివారం రంజాన్ సందర్భంగా జనసేన వారి సహకారంతో జరపడం ఆనందంగా ఉంది. అలాగే ఈ రంజాన్ పండుగ సందర్భంగా అల్లాహ్ ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు చేకూర్చాలని రహంతుల్లా భావించారు.

శేరిలింగంపల్లి జనసేన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

శతఘ్ని న్యూస్: శేరిలింగంపల్లి నియోజకవర్గం, కో ఆర్డినేటర్ డాక్టర్.మాధవరెడ్డి ఆధ్వర్యంలో శనివారం జనసేన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. అసెంబ్లీ ఎన్నికల బరిలో జనసేన పార్టీ పోటీచేయనున్న నేపధ్యంలో ఈ సమవేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యకర్తల సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధారం రాజలింగం కార్యకర్తలతో మాట్లాడుతూ పార్టీ యొక్క సిద్ధాంతాలను ప్రతి ఒక కార్యకర్త బలంగా ప్రజలోకి తీసుకుని వెళ్ళాలి అని అన్నారు. సమస్యలపై కూడా దృష్టి సారించి పోరాటం చేసేలా సిద్ధ పడాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్రాక్షాయని, పుష్ప, అరుణ్, శ్రవణ్, సందీప్, లక్ష్మీనారాయణ, మాధవరావు, ప్రవీణ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

సుంకర కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందజేత

శతఘ్ని న్యూస్: డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం పురపాలక సంఘం 9వ వార్డులో నివాసముంటున్న సుంకర నాగేశ్వరరావు కిడ్నీ వ్యాధితో బాధపడుతుండడంతో మెండా శ్రీకాంత్ నెలకు సరిపడే నిత్యావసర వస్తువులు అందచేసారు. ఆయన ప్రతీ నెల పంపుతానని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులు ఆయనకు ధన్యవాదములు తెలిపారు. తమ కుటుంబానికి సహాయం చేయిస్తున్న జనసేన పార్టీ తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ విజయలక్ష్మి వాసు మరియు ఏడో వార్డు కౌన్సిలర్ గండి దేవి హారిక స్వామిలను సుంకర కుటుంబీకులు ధన్యవాదములు తెలిపారు.

జనసేన ప్రజా చైతన్య యాత్ర

శతఘ్ని న్యూస్: బొబ్బిలి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ లక్షంగా, విజయనగరం జిల్లా, బొబ్బిలి నియోజకవర్గం ఇంచార్జ్ డా.గిరాడ అప్పలస్వామి జనసేన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా "ఆంధ్రా జనం – పోయాం మోసం "అనే కార్యక్రమాన్ని 11వ రోజు బాడంగి మండలం కోటిపల్లి, బోత్సవానివలస గ్రామ జనసైనికుల ఆహ్వానం మేరకు గ్రామంలో ఇంటింటా ప్రచారం చేసి జనసేన పార్టీని బలోపేతం చేసే దిశగా పార్టీని ముందుకు నడిపిస్తూ, ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కరానికి హామీ ఇస్తూ, ప్రభుత్వంపై పోరాటానికి కార్యాచరణ రూపొందిస్తు ముందుకు వెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి, బోత్సవానివలస గ్రామ జనసైనికులు మరియు బొబ్బిలి నియోజకవర్గ జనసైనికులు పాల్గొన్నారు.

SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 23 ఏప్రిల్ 2023

జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబును కలిసిన అమలాపురం నేతలు

శతఘ్ని న్యూస్: డా.బి ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కొణిదెల నాగబాబుని హైదరాబాద్ లో జనసేన అమలాపురం పార్లమెంట్ నేత డిఎమ్ఆర్ శేఖర్ అధ్వర్యంలో అమలాపురం జనసేన నేతలు శుభాకాంక్షలు తెలిపారు. నాగబాబుని కలిసిన వారిలో అమలాపురం మున్సిపల్ చైర్మన్ మాజీ చైర్మన్ యాళ్ళ నాగసతీష్, ఇసుకపట్ల రఘుబాబు, లింగోలు పండు, కంచిపల్లి అబ్బులు, పడాల నానాజీ, పోలిశెట్టి బాబులు, ఉండ్రు భగవాన్ దాస్, ఆర్డిఎస్ ప్రసాద్, వాకపల్లి వెంకటేశ్వరరావు, కంకిపాటి గోపి, గంధం శ్రీను, నల్లా వెంకటేశ్వరరావు, పాలూరి స్వామి, అల్లాడి రవి తదితరులున్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహ భూమి పూజ కార్యక్రమం విజయవంతం



శతఘ్ని న్యూస్: ముధోల్, భైంసా పట్టణంలోని విశ్రాంతి భవనం ముందర గల చాకలి ఐలమ్మ గద్దె వద్ద భూమి పూజ కార్యక్రమం రజక సంఘాల సమితి జిల్లా కో కన్వీనర్ సుంకెట పోషెట్టి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి హాజరై మాట్లాడారు ముధోల్ నియోజకవర్గంలో భైంసా మున్సిపల్ పట్టణంలో విగ్రహ ప్రతిష్ట స్థాపన కొరకు భూమి పూజ చేసి, విగ్రహ ఏర్పాటు కొరకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారికి సన్మానం చేసిన రజకులు అదేవిధంగా చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర పుస్తకాన్ని బహూకరించడం జరిగింది. అలాగే ఇక్కడకు వెచ్చేసిన డివిజన్ పరిధిలోని రజకులకు, ప్రజా సంఘాలకు, అన్నా బాహు సాటే కమిటీకి, దళిత బహుజన ఉద్యమ నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాదవ్ రాజేష్ బాబు, డైరెక్టర్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు విలాస్ గాదేవర్, మురళి గౌడ్, లస్మన్న, యశ్వంత్ బన్సోడే ప్రజా ప్రతినిధులు పొషెట్టి, సాహెబ్ రావు, ఉత్తం బలెరావ్, మారుతి, శంకర్, రజక సంఘం నాయకులు, బాబు,దత్తు, పోశెట్టి, సాయినాథ్, హరీష్, ముత్యం, భుమేశ్, జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకులు సుంకెట మహేష్ బాబు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

అంగరంగ వైభవంగా డా.పసుపులేటి హరి ప్రసాద్ జన్మదిన వేడుకలు

శతఘ్ని న్యూస్: తిరుపతి, జనసేన పార్టీ ఫాచ్ సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరి ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న తిరుపతి నగర ప్రముఖులు, ఎక్స్ ఎమ్మెల్యే సుగుణమ్మ, ఎమ్మెల్సి సిపాయి సుబ్రహ్మణ్యం, కోడూరు బాలసుబ్రమణ్యం, జనసేన విజయవాడ ఇంచార్జ్ బండరెడ్డి రాంబండ్ రెడ్డి, జీడీ నెల్లూరు ఇంచార్జ్ పొన్న యుగంధర్, చంద్రగిరి ఇంచార్జ్ సురేంద్ర, మదనపల్లి ఇంచార్జి రాందాస్ చౌదరి, కాంగ్రెస్ నాయకులు సరిత నాగరాజు, తిరుపతి ఇంచార్జి కిరణ్ రాయల్, తిరుపతి పట్టణ అధ్యక్షులు రాజారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి అకేపాటి సుభాషిణి, రాష్ట్ర అధికారప్రతినిధి కీర్తన, తిరుపతి పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మి, కోడూరు ఇంచార్జి తాతంశెట్టి నాగేంద్ర, జోగినేని చిన్న మని, పూతలపట్టు నియోజకవర్గం రమాదేవి, తిరుపతి జైన్ ఫ్యామిలీ, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన నాయకులు, జనసైనికులు, వీరామహిళలు, తిరుపతి ప్రజలు సుమారుగా 5000 మంది డా.పసుపులేటి హరిప్రసాద్ జన్మదిన వేడుకలకు హాజరయి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

మల్లాడి కృష్ణారావుని పరామర్శించిన పితాని

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం, జనసేనపార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజవర్గం ఇంచార్జ్ పితాని బాలకృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదం నుంచి బయటపడి యానాం క్షేమంగా చేరుకున్న టీటీడీ పాలక మండలి సభ్యులు మల్లాడి కృష్ణారావుని పరామర్శించడం జరిగింది. వీరితో సానబోయిన మల్లికార్జునరావు, ముత్యాల జయలక్ష్మి, అత్తిలి బాబురావు, విత్తనాల అర్జున్, పితాని రాజు, చిట్టూరి దొరబాబు, పోతబత్తుల రాంబాబు, వైదాడి దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

కొండపల్లిలో ఘనంగా రంజాన్ వేడుకలు

శతఘ్ని న్యూస్: మైలవరం, కొండపల్లిలో ఘనంగా జరిగిన రంజాన్ వేడుకల్లో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ అక్కల రామ మోహనరావు (గాంధి) పాల్గొనడం జరిగింది. మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని, ఈ రంజాన్ పర్వదినాన్ని అందరూ సంతోషంగా జరుపుకోవాలని, రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కల గాంధి మాట్లాడుతూ ముస్లిం సోదర, సోదరీమణులు పవిత్ర రంజాన్ మాసాన్ని ఎంతో నిష్టతో కఠినంగా ఉపవాస దీక్షలను భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారని పేర్కొన్నారు. క్రమ శిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక రంజాన్ పండుగ అన్నారు. పవిత్రతకు, త్యాగానికి, సోదరభావానికి చిహ్నమైన రంజాన్ పర్వదిన వేడుకల్లో పాల్గొనటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అల్లా దయతో అందరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

లోకం మాధవి ఆధ్వర్యంలో యువ భరోసా కార్యక్రమం

శతఘ్ని న్యూస్:నియోజకవర్గ జనసేన నాయకురాలు లోకం మాధవి గారి ఆధ్వర్యంలో చేపట్టిన యువ భరోసా అనే కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం లోని పేద విద్యార్థిని విద్యార్థులకు ఎంసెట్ రిజిస్ట్రేషన్ మరియు కోచింగ్ ఉచితంగా ఇవ్వదలుచుకున్నారు. దానిలో భాగంగానే ఏప్రిల్ 15 నుండి నియోజకవర్గంలోని సుమారు 250 పైచిలుకు విద్యార్థిని విద్యార్థులకు మిరాకిల్ కాలేజీలో ఉచితంగా ఎంసెట్ శిక్షణ తరగతుల ప్రారంభించారు. ఈరోజు అక్కడికి వెళ్లిన జనసేన నాయకులు లోకం ప్రసాద్ గారు అక్కడ ఉన్న విద్యార్థిని విద్యార్థులతో ముచ్చటించడం జరిగింది. లోకం ప్రసాద్ గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం మొదలు పెట్టడానికి ముఖ్య ఉద్దేశం నియోజకవర్గంలోనే పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి అని, మెరుగైన విద్యా ఉద్యోగాలు కనిపించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం మొదలు పెట్టామని శ్రీ లోకం ప్రసాద్ గారు తెలియజేశారు. విద్యార్థులకు ఎప్పుడు అండగా జనసేన నాయకురాలు శ్రీమతి లోకం మాధవి గారు ఉంటారు అని భరోసా ఇచ్చారు. ఆ తరువాత విద్యార్థులకు కావలసిన పుస్తకాలు మరియు మెటీరియల్స్ ని పంపిణీ చేశారు. మల్లికార్జునరావు, ముత్యాల జయలక్ష్మి, అత్తిలి బాబురావు, విత్తనాల అర్జున్, పితాని రాజు, చిట్టూరి దొరబాబు, పోతబత్తుల రాంబాబు, వైదాడి దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 23 ఏప్రిల్ 2023



శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 23 ఏప్రిల్ 2023